ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 02.10.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచ శాంతి కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేస్తున్న నిరంతర కృషిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.

2. జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ఘనంగా నిర్వహించారు.

3. గ్లోబల్ హార్టికల్చర్ హబ్ వల్ల ఉద్యానవన రంగం బలోపేతమై , ఆంధ్రప్రదేశ్ రైతులకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

4. జపాన్‌లోని ఐచి-నగోయాలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారతదేశం 75 పతకాలు సాధించి పతకాల పట్టికలో 5వ స్థానానికి చేరుకుంది.

SHAH - PUTIN PM

ప్రపంచ శాంతి కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేస్తున్న నిరంతర కృషిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మహాత్మా గాంధీ జయంతి రోజున పుతిన్ చేసిన ఈ వ్యాఖ్యలు , ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచ శాంతి కోసం విశ్వసనీయమైన గొంతుకగా ఎదిగిందనడానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. యుద్ధాలు, ఘర్షణలు, అశాంతి

నెలకొన్న పరిస్థితుల్లో సమస్యలకు యుద్ధభూములపై పరిష్కారం లభించదని తెలిపారు. చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కారం సాధ్యమని ప్రధాన మంత్రి ప్రపంచానికి సందేశం ఇచ్చారని అమిత్ షా తెలిపారు. ప్రపంచం సంక్షోభాన్ని ఎదుర్కొన్న ప్రతిసారీ భారత దేశ అభిప్రాయాలకు ప్రాధాన్యత పెరిగిందని అమిత్ షా పేర్కొన్నారు.

NSD

UAE-GANDHI JAYANTI

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ఘనంగా నిర్వహించారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని ప్రవాస భారతీయులు గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. శాంతి, సామరస్యం, అహింసపై మహాత్మా గాంధీ అందించిన చిరస్మరణీయ సందేశాన్ని గుర్తుచేసుకుంటూ పలువురు నివాళులర్పించారు. అబుదాబిలోని భారత రాయబార కార్యాలయంలో రాయబారి డాక్టర్ దీపక్ మిట్టల్, కార్యాలయ అధికారులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాంతి, అహింసపై గాంధీజీ సందేశానికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా వారు పునరుద్ఘాటించారు. రాయబార కార్యాలయ అధికారి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఇతర అధికారులు కాన్సులేట్ ప్రాంగణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూఏఈలోని సంగీత పాఠశాలకు చెందిన భారతీయ విద్యార్థులు కూడా మహాత్మునికి ప్రత్యేకంగా నివాళులర్పించారు.

NSD

VP PM GANDHI SMRITI

న్యూఢిల్లీలోని గాంధీ స్మృతి వనంలో ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సాయంత్రం మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. పలువురు ప్రముఖులు కూడా బాపూజీకి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకులతో పాటు పాఠశాల విద్యార్థులు భక్తి గీతాలు ఆలపించారు.

NSD

అమిత్ షా పర్యటన:

ఈనెల 4వ తేదీన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటి స్తారు. మెదక్ జిల్లా, తూప్రాన్‌లోని ఊర్జీ ఇండస్ట్రియల్ పార్క్‌లో అమూల్ డెయిరీ ప్లాంట్ ను అమిత్ షా ప్రారంభిస్తారు. శబరీ డెయిరీ ప్రాజెక్టు భూమిపూజ కార్యక్రమంలో కూడా కేంద్ర హోం మంత్రి పాల్గొంటారు. రోజుకు 5 లక్షల లీటర్ల సేకరణ సామర్థ్యంతో ఈ ప్లాంట్ రాష్ట్ర పాడిరైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఈ విషయాన్ని ఒక ప్రకటనలో వెల్లడించారు. 'శ్వేత విప్లవం 2.0 'లో భాగంగా రాష్ట్రంలో 1 ,525 కొత్త పాడి సహకార సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. NCDC ద్వారా తెలంగాణలో ధాన్యం కొనుగోలుతో సహా వివిధ సహకార రంగాలకు కేంద్రం భారీగా నిధులు మంజూరు చేసిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

HYD -PTC

VAISHNAW-RAIL SPEED

కత్రా–బనిహాల్ రైల్వే మార్గంలో రైళ్ల వేగాన్ని గంటకు 75 కిలోమీటర్ల నుంచి 100 కిలోమీటర్లకు పెంచడం చారిత్రక మైలురాయిగా రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. శ్రీమాత వైష్ణోదేవి కత్రా–బనిహాల్ మధ్య 111 కిలోమీటర్ల పొడవైన మార్గంలో గంటకు 100 కిలో మీటర్ల వేగాన్ని ఈరోజు విజయవంతంగా పరీక్షించారు. వందేభారత్ ఎక్స్ ప్రెస్ గంటకు 100 కిలో మీటర్ల వేగంతో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చెనాబ్ వంతెన , భారతదేశపు తొలి కేబుల్-స్టేడ్ అంజీ వంతెనను దాటింది. ఈ వేగం పెంపుతో ఉధంపూర్ –శ్రీనగర్–బారాముల్లా రైలు లింక్ ప్రాజెక్టులో రైళ్ల నిర్వహణ మరింత సులభతరమవుతుంది. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు ప్రయాణికులకు వేగవంతమైన , సురక్షితమైన, సౌకర్యవంతమైన రైలు ప్రయాణం అందుబాటులోకి వస్తుందని రైల్వే శాఖ తెలిపింది.

NSD

PIYUSH - G20 MEETING

భారతదేశం వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. అమెరికాలోని మిల్వాకీలో జరిగిన జీ-20 వాణిజ్య మంత్రుల ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగించారు. అంతర్జాతీయ వ్యాపార లోపాలను సరిదిద్దడానికి ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. 140 కోట్ల మంది ప్రజల స్వదేశీ అవసరాలతో భారత్ వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని పేర్కొన్నారు. గ్లోబల్ సప్లై చైన్‌లో నమ్మకమైన భాగస్వామిగా భారత్ తయారీ రంగాన్ని విస్తరిస్తోందని మంత్రి వెల్లడించారు.

NSD

AP-SITHARAMAN

గ్లోబల్ హార్టికల్చర్ హబ్ వల్ల ఉద్యానవన రంగం బలోపేతమై , ఆంధ్రప్రదేశ్ రాయలసీమ ప్రాంత రైతులకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెలో రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుతో పాటు, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు మంత్రి ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రధాన ఉద్యానవన కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తున్నాయని నిర్మలా సీతారామన్ చెప్పారు. రైతులకు మెరుగైన నీటి నిర్వహణ , ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం , మౌలిక సదుపాయాలు అందించి వారి ఆదాయాన్ని పెంచాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. గ్లోబల్ హార్టికల్చర్ హబ్ పది జిల్లాల్లో ఏర్పా టవుతుంది. మామిడి, అరటి, టమాటా, దానిమ్మ వంటి పంటలను ప్రోత్సహిస్తుంది. మూడు దశల్లో అమలు కానున్న ఈ ప్రాజెక్టుకు సుమారు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడి అవసరమవుతుందని అధికార వర్గాలు అంచనా వేశాయి.

NSD

MUMBAI SONOWAL

గాంధీ జయంతి సందర్భంగా ముంబై పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో ఇందిరా డాక్ వద్ద నిర్వహించిన 'స్వచ్ఛతా అభియాన్ 2026' కార్యక్రమంలో కేంద్ర నౌకాయానం, జలమార్గాలు, రేవుల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశించిన 'స్వచ్ఛ భారత్' స్వప్నానికి పారిశుద్ధ్యమే ప్రధాన మూలస్తంభమని పేర్కొన్నారు.

NSD

CULTURE MIN.- E AUCTION

ప్రధానమంత్రికి అందించిన బహుమతులు, జ్ఞాపికల 8వ విడత ఈ-వేలం గడువును ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించారు. ఈ విడతలో ఢిల్లీ నగర విభిన్న కోణాలను ప్రతిబింబించే 30 రకాల జ్ఞాపికలు అందుబాటులో ఉన్నాయని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ తెలిపింది. వీటిలో తొమ్మిది ఫోటో ఫ్రేమ్‌లు, తొమ్మిది జ్ఞాపికలు, ఆరు విగ్రహాలు, శిల్పాలు ఉన్నాయి. అలాగే రెండు ఢిల్లీ మెట్రో నమూనాలు, ఒక క్రీడా జ్ఞాపిక, ఆధ్యాత్మిక వస్తువులు, పెయింటింగ్, కళాఖండాలు, చేతివృత్తుల వస్తువులు ఈ సేకరణలో ఉన్నాయి. రోహిణిలోని విద్యార్థి నుంచి ఢిల్లీ మెట్రో, శాసనసభ, నూతన పార్లమెంట్ వరకు ఢిల్లీలోని విభిన్న కథనాలను ఈ జ్ఞాపికలు తెలియజేస్తున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని 'నమామి గంగే' ప్రాజెక్ట్‌కు కేటాయించడం ద్వారా ఈ జ్ఞాపికలకు ఒక విశిష్ట ప్రజా ప్రయోజనాన్ని కలిగిస్తున్నట్లు వెల్లడించింది.

NSD

MAHA-MOU SIGNS

మహారాష్ట్ర ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం 67 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. వీటి ద్వారా 8.5 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 2.9 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. డేటా సెంటర్లు, ఐటీ, సెమీకండక్టర్లకు అత్యధిక పెట్టుబడులు వస్తాయి. ఆ తర్వాత ఇంధనం, క్లీన్‌టెక్, పునరుత్పాదక ఇంధనం, ఏరోస్పేస్, రక్షణ

రంగాలు ఉన్నాయి. రాష్ట్రాన్ని ప్రధాన పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో 'ఇన్వెస్ట్ మహారాష్ట్ర' వేదికను ముఖ్యమంత్రి ప్రారంభించారు.

NSD

GOA-AGRI MINISTER

గోవాలోని సుమారు ఆరు వేల మంది 'లఖ్‌పతి దీదీ'ల ఆర్థిక కార్యకలాపాలు విస్తరించేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. వారి ఆదాయాన్ని మరింత పెంచేందుకు అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. గోవాలోని పొండాలో స్వయం సమృద్ధి, వ్యవసాయం, మహిళా సాధికారతపై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యుత్ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్, గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ హాజరయ్యారు. కుషావతి జిల్లాలో గోవాకు మూడో కృషి విజ్ఞాన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చౌహాన్ ప్రకటించారు.

NSD

EVE ASIAN GAMES

జపాన్‌లోని ఐచి-నగోయాలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత క్రీడాకారులు పదమూడో రోజైన ఈరోజు కూడా పలు పతకాలను సాధించారు. భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శనతో ఐదు స్వర్ణ పతకాలు సాధించారు. రెజ్లింగ్‌లో ఒకటి, బాక్సింగ్‌లో మూడు, ఆర్చరీలో ఒక స్వర్ణం భారతజట్టు గెలుచుకున్నాయి. పురుషుల 65 కిలోల ఫ్రీస్టైల్ రెజ్లింగ్‌లో సుజీత్ కల్కాల్ స్వర్ణ పతకం సాధించారు. ఈ విజయాలతో ఆసియా క్రీడల పతకాల పట్టికలో భారత్ ఐదో స్థానానికి చేరుకుంది. భారత్ మొత్తం 75 పతకాలు సాధించింది; ఇందులో 15 స్వర్ణాలు, 25 రజతాలు, 35 కాంస్య పతకాలు ఉన్నాయి.

NSD

NEELAM DP-I 02.10.2026

SHAH - PUTIN PM

Union Home Minister Amit Shah today said that Russian President Vladimir Putin's appreciation of Prime Minister Narendra Modi's tireless

efforts towards global peace brings immense pride to every Indian. Mr Shah said that Mr Putin's statement, which coincides with the birth anniversary of Mahatma Gandhi, demonstrates that India, under the leadership of Mr Modi has emerged as a trusted voice for global peace. In a social media post, the Home Minister added that during periods marked by wars, conflicts and turbulence, Mr Modi has conveyed the message that solutions do not emerge from battlefields but through dialogue and diplomacy. He emphasised that India, under the leadership of the Prime Minister, has always stepped forward with help and assistance, whether in situations of war or calamity. The Home Minister said that it has given a new recognition to India's timeless tradition of Vasudhaiva Kutumbakam. He also said that due to these reasons, India's voice matters greatly today whenever the world faces a global crisis, and Mr Modi's words are listened to with keen attention.

<><>SAMARTH/ANUPAM/1247 HRS

TRIPTI::RZ EP-II 02.10.2026

UAE-GANDHI JAYANTI

The Indian community in the UAE marked Gandhi Jayanti with tributes to Mahatma Gandhi, remembering his enduring message of peace, harmony and non-violence. At the Indian Embassy in Abu Dhabi, Ambassador Dr Deepak Mittal and embassy officials paid floral tribute to Mahatma Gandhi, reaffirming his timeless message of peace and non-violence. Consul General Dr E. Vishnu Vardhan Reddy, along with officials, paid floral homage to the bust of Mahatma Gandhi at the Consulate premises. Young Indian students from a music school in the UAE also paid homage to the Mahatma with a soulful rendition of 'Vaishnav Jan To' in Arabic and Hindi, reflecting the universal appeal of Mahatma Gandhi's message of peace and harmony.

- MUSIC - (VAISHNAV JAN TO - ARABIC & HINDI)

<><><>MANISH SHIVA/ DUBAI/ MAIL/ 1721

TRIPTI EP-I 02.10.2026

VP PM GANDHI SMRITI

Vice President C P Radhakrishnan and Prime Minister Narendra Modi paid tributes to Mahatma Gandhi at Gandhi Smriti in New Delhi this evening. Several other dignitaries also paid tributes to Bapu. Eminent singers as well as school students sung devotional songs during programme.

<><>ANUPAM/1756

TRIPTI : MEENU EP-I 02.10.2026

AP-SITHARAMAN

Union Finance Minister Nirmala Sitharaman has said the Global Horticulture Hub will strengthen the horticulture sector and create better opportunities for farmers in the Rayalaseema region of Andhra Pradesh.

Ms. Sitharaman laid the foundation stone for the Rayalaseema Global Horticulture Hub project and the Indian School of Agriculture at Madanapalle in Annamayya district today. Andhra Pradesh Chief Minister N. Chandrababu Naidu and Deputy Chief Minister Pawan Kalyan were present on the occasion.

Speaking at the event, the Finance Minister said, the Centre and the State are working together to develop Andhra Pradesh as a major horticulture centre. She stressed the need for better water management, modern technology and infrastructure to support farmers and improve their incomes.

The Finance Minister highlighted Central Government schemes, including PM-KISAN, crop insurance and PM-KUSUM. She also said climate-resilient crop varieties and solar-powered farm pumps are being promoted.

The Union Minister said the Indian School of Agriculture will help farmers adopt modern technology, scientific methods and research. She expressed hope that the institution will develop into a world-class centre.

The Global Horticulture Hub will cover ten districts and promote crops including mango, banana, tomato and pomegranate. The project will be implemented in three phases, with an estimated investment of about one lakh crore rupees.

<>Allu Murali/Vijayawada/MAIL/1702

NEELAM DP-I 02.10.2026

VAISHNAW-RAIL SPEED

Minister for Railways Ashwini Vaishnaw has said that Railways today achieved a historic milestone as the speed increased to 100 kilometres per hour on Katra-Banihal section and Vande Bharat crossed Chenab and Anji Bridges at 100 kilometres per hour. The maximum permissible speed on the 111 kilometres long Shri Mata Vaishno Devi Katra - Banihal section has been increased from 75 kilometres per hour to 100 kilometres per hour. The increased speed was successfully tested today. Vande Bharat Express (Train No. 26401/26404) created a new record by crossing the world's highest Chenab Bridge and India's first cable-stayed Anji Bridge at 100

kilometres per hour. This enhancement will make train operations on the USBRL project smoother, reduce travel time and provide faster, safer and more comfortable journey to the passengers.

<><>ANUPAM/1340

TRIPTI EP-I 02.10.2026

CULTURE MIN.- E AUCTION

The 8th edition of e-auction of gifts presented to the Prime Minister has been extended until 31st of this month. Culture Ministry said, this edition features 30 different mementos showcasing the diverse dimensions of Delhi. The 30 mementos include nine photo frames, nine mementos, and six idols, sculptures and statues. The collection also includes two Delhi Metro models, a sports memorabilia item, religious objects, a painting, artworks and craft items, among others. The Ministry said, from a student in Rohini to the Delhi Metro, the Legislative Assembly and the New Parliament, these mementos carry stories from across Delhi. The auction gives these memories a larger public purpose, with the proceeds going to the Namami Gange Project. The Ministry further noted that for auction dates, participation details and the complete catalogue, visit the official PM Mementos e-Auction portal: pmmementos.gov.in <http://pmmementos.gov.in>.

<><>ARZOO/ANUPAM/1628

TRIPTI EP I 2.10.26

PIYUSH - G20 MEETING

Commerce and Industry Minister Piyush Goyal has called for WTO-compliant approach to correcting global trade distortions at the concluding day of G20 Trade Ministers' Meeting in Milwaukee, US. Speaking on structural excess capacity and production, Mr Goyal said, India is the fastest-growing large economy in the world, with a domestic-demand-driven economy serving 1.4 billion people. He highlighted that India is building manufacturing value chains from design to finished goods as a trusted link in global supply chains. He said India's manufacturing capacity serves its domestic and global needs and India does not have structural excess capacity in the sectors identified by the G-20 Presidency.

Mr Goyal said India shares the concerns of many Members that trade-distorting support in some economies can lead to dumping and predatory pricing. He said such concerns are addressed through WTO-consistent measures, including anti-dumping and countervailing duties,

based on evidence and subject to judicial review. He emphasised that industrial capacity in itself is not the issue, while distortions can arise where geographical concentration of production is driven by hidden subsidies and support. He said diversification of production and supply chains is a legitimate objective, but cannot be used as a pretext for measures outside WTO rules or for shifting the burden of adjustment onto developing countries, which must retain policy space to industrialise. He also said that sharing of statistics and data should take place within existing mechanisms.

<><>Suparna/1803

TRIPTI : HC EP-I 02.10.2026

MUMBAI SONOWAL

Union Minister for Ports, Shipping and Waterways Sarbananda Sonowal has said cleanliness remains central to Prime Minister Narendra Modi's vision of a Swachh Bharat. Mr. Sonowal made the remarks while participating in the Mumbai Port Authority's Swachhata Abhiyan 2026 programme at Grey Gate, Indira Dock, to mark the birth anniversary of Mahatma Gandhi. During the programme, Jawahar Dweep Marine Oil Terminal, operated by the Mumbai Port Authority, was declared a plastic-free oil terminal. Mr. Sonowal also interacted with sanitation workers, known as Safai Karmis, and felicitated them for their contribution to maintaining cleanliness and operational efficiency at the port. He also dedicated the OSR facilities to the nation.

<><>**C PRARTHNA, NIVEDITA BHORKAR, MUMBAI, MAIL, 1707**

TRIPTI : SAPNA EP-I 02.10.2026

MAHA-MOU SIGNS

Maharashtra signed 67 Memoranda of Understanding involving proposed investments worth over 8.5 lakh crore rupees at the Maharashtra Investment Summit in the presence of Chief Minister Devendra Fadnavis. The proposed investments are expected to generate around 2.9 lakh jobs. Data centres, IT and semiconductors account for the largest share of the proposed investment, followed by energy, cleantech, renewable energy, aerospace and defence. Mr. Fadnavis also launched a platform, 'Invest Maharashtra' aimed at making the state a major investment destination. He said, the government would provide coordinated support to investors for land, power, infrastructure, approvals and skilled manpower. The proposed investments cover sectors including advanced manufacturing, healthcare,

agricultural processing, electronics and renewable energy. The Chief Minister said, the benefits of major investments should reach local MSMEs, suppliers, youth and farmers through supply-chain opportunities and skill development. Investment proposals have been received from several regions, including Nagpur, Nashik, Pune, Chhatrapati Sambhajinagar, Ratnagiri, Palghar and the Mumbai Metropolitan Region. The state has set a target of building a $1 trillion economy by 2030.

<><><> C PRARTHNA/NIVEDITA BHORKAR/MUMBAI/1605

TRIPTI : SAPNA EP-I 02.10.2026

GOA-AGRI MINISTER

A programme highlighting initiatives for self-reliance, agriculture and women’s empowerment took place in Ponda, Goa, under the State Government’s Seva Sankalp Abhiyan. Union Agriculture and Farmers’ Welfare Minister Shivraj Singh Chouhan, Union Minister of State for Power Shripad Naik and Chief Minister Dr. Pramod Sawant attended the programme. Union Agriculture and Farmers’ Welfare Minister Shivraj Singh Chouhan said, around six thousand Lakhpati Didis in Goa will be supported to expand their economic activities, with the aim of helping them achieve higher incomes.

Mr. Chouhan also announced that a third Krishi Vigyan Kendra will be established in Goa in the Kushavati district. He said the government will extend necessary support to farmers and women associated with Self-Help Groups to strengthen their livelihoods. The Minister said, government is making extra efforts like new plantation to increase coconut production which is getting affected due to ageing trees.

Chief Minister Dr. Pramod Sawant said, Goa, known primarily for tourism and mining, is now developing a new identity as a state producing a variety of quality agricultural products. He said around 52 thousand farmers in Goa are engaged in cultivation of different crops. The Chief Minister said around 80 crore rupees was distributed at the programme for various initiatives.

Dr. Sawant said, Swayampurna Goa is taking shape through the combined strength of women, farmers and the people of the state. The Goa Fresh brand was also launched at the programme. The brand aims to promote agricultural products produced by farmers in Goa. A policy for Farmer Producer Organisations was released and agricultural subsidies were distributed to beneficiaries. A Memorandum of Understanding was signed between the Agriculture Department and the National Institute of

Hydrology. The Startup Village Entrepreneurship Programme was launched to promote rural entrepreneurship and women's empowerment. Lakhpati Didis were felicitated, while financial assistance was provided to Self-Help Groups and approval orders for pink electric rickshaws were distributed.

Petrol-powered water pumps were distributed to farmers for irrigation, while medicines and mineral mixture kits were provided to dairy farmers. Swayampurna Mitras and Gram Panchayats were also felicitated at the programme.

<><><> MAHESH CHOPADE/RASHMI NARSE/PANAJI/1615

TRIPTI EP-II 02.10.2026

EVE ASIAN GAMES-1600 HRS

The gold rush continued for India at the Asian Games in Aichi-Nagoya, Japan, as Indian athletes delivered a stellar performance on Day 13, clinching five gold medals-one in wrestling, three in boxing and one in archery-in a spectacular display of skill, determination and sporting excellence.

Indian wrestler Sujeet Kalkal scripted a remarkable comeback to win the gold medal in the men's 65-kilogram freestyle event. The 23-year-old Indian produced a stunning fightback in the final, recovering from a 4-9 deficit to defeat Tajikistan's Abdulmazhid Kudiev 10-9 and clinch the Asian Games title.

With this victory, Sujeet has joined the elite company of Yogeshwar Dutt and Bajrang Punia, becoming the third Indian wrestler to win Asian Games gold in the men's 65-kilogram category.

In Boxing, Parveen Hooda won the gold medal in the women's 65kg category, defeating Chinese Taipei's Nien-Chin Chen 3-2 in a split decision in the final. Ankush Panghal clinched the gold medal in the men's 80-kilogram categor, defeating South Korea's Kim Minseong by a split decision, 4-0, in the final.

Earlier, Lovlina Borgohain also clinched a gold medal in the women's 75kg category, defeating China's Bao Ziyi by a unanimous 5-0 decision in the final. It is India's only second gold medal in women's boxing at the Asian Games, following Mary Kom's gold in 2014.

In archery, India's women's recurve team created history by clinching its maiden Asian Games gold medal. The trio of Ankita Bhakat, Kirti Sharma and Kumkum Mohod defeated world champions South Korea 5-3 in a

thrilling final.

India also bagged silver in the mixed recurve team event. Kumkum Mohod and Dhiraj Bommadevara finished runners-up after going down 3-5 to China in a closely contested final.

In Sepaktakraw, India secured the bronze medal in the men's quadrant event. The Indian team lost 0-2 to Japan in the semi-final but earned a place on the podium.

In sailing, Nethra Kumanan clinched bronze in the women's dinghy event. The 29-year-old Indian sailor finished third with an overall score of 14 points.

With these impressive performances, India has climbed to fifth position in the overall medal standings. The country's medal tally has risen to 75, including 15 gold, 25 silver and 35 bronze medals.

<><><>**SWATI/NET/1535 HRS**